జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
బుధవారం | 30 | ఏప్రిల్, 2025 | పేజీలు 3



## రైతు బాంధవుడు తుమ్మల

2 లో



కడుపు ఎందుకు మండుతోంది కేసీఆర్...!

రాష్ట్రంలో నాలుగు వేల మంది సర్వేయర్‌లు రానున్నారు

రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డి

# దేశంలో రోల్ మోడల్‌గా భూ భారతి చట్టం



**నేలకొండపల్లి, ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి :** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం దేశంలోనే రోల్ మోడల్ గా నిలుస్తుందని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలం లోని సుర్దేపల్లి లో మంగళవారం జరిగిన భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏ పని చేసినా ప్రజలకు ఉపయోగపడాలని చేస్తుందని అన్నారు. ప్రజల కోసం ప్రభుత్వం ఒక జీవో తీసుకొస్తే ప్రజల సమస్యలు తీర్చేది గా ఉండాలని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం లో హడావుడి గా తన కుటుంబానికి దోచిపెట్టాలని అరరహితంగా ధరణి ని తీసుకొచ్చారని అన్నారు. ధరణి 2020 చట్టం ఫలితంగా బీఆర్ఎస్ ప్రభుత్వం కూలిపోయిందని అన్నారు. 18 రాష్ట్రాలలో రెవిన్యూ చట్టాలను పరిశీలించి భూ భారతి చట్టం తీసుకొచ్చామని అన్నారు. 2025 భూ భారతి చట్టం తీసుకొచ్చి ప్రజలకు అంకితం చేశామని అన్నారు. గత బీఆర్ఎస్ తీసుకొచ్చిన ధరణి చట్టం లో విధి విధానాలు లేవన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అమలు చేసిన భూ భారతి చట్టం లో అన్ని విధి విధానాలు అమలు చేశామని అన్నారు. నేలకొండపల్లి మండలం లోని 2300 అప్లికేషన్ లు వచ్చాయని తెలిపారు. ప్రతీ జిల్లాలో 40 శాతం సాదా బైనామా అంశాలే పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం లో 9 లక్షల 26 వేల మంది సాదా బైనామా కి అప్లికేషన్ లు పెట్టుకున్నారని అన్నారు. అసలు ధరణి లో సాదా బైనామా ఊసేలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర పరిస్థితి చూసి దుఖం అగడం లేదని కేసీఆర్ చెపుతున్నారని.. ఎందుకు ఉద్యోగం పీకారని...లేక పేద వారు సన్న బియ్యం తింటున్నారనా...భూమి సమస్యలు పరిష్కరమవుతున్నాయని కడుపు మండుతుందా అన్నారు. అనాటి ప్రభుత్వం లో మంత్రులను కూడ కలిసే పరిస్థితి లేదని అన్నారు. ధనిక రాష్ట్రం ను అప్పుల పాలు చేస్తే...అప్పులు తీర్చుకుంటు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అన్నారు. అనాడు ధరణి ఉన్నప్పుడు భూమి ఉన్న ప్రతీ అసామి భయానికి గురయ్యేవారని అన్నారు. ఇప్పుడు భూ భారతి చట్టంలో రైతుల అన్ని సమస్యలు పరిష్కారం లభిస్తుందని అన్నారు. అనాడు ఇందిరాగాంధీ పేదలకు "భూముల పంపిణీ చేసిందని అన్నారు. పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక'. చేసిన నాలుగు మండలాల్లో రేపటికి రెవిన్యూ సదస్సులు పూర్తవుతాయని అన్నారు. భూ వివాద రహిత మండలాలు గా ఈ నాలుగు మండలాలు ఉంటాయని అన్నారు. మే 5 నుంచి రాష్ట్రంలో మిగతా జిల్లాలో ఒక్కో మండలం ను పైలెట్ ప్రాజెక్ట్ గా తీసుకుంటామని అన్నారు. జూన్ 3 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ రెవిన్యూ గ్రామం కు అధికారులు వస్తారని అన్నారు. ఆగస్టు 15 లోపు మొదటి పేస్ లో రెవిన్యూ సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మరో 15 రోజులలో నాలుగు వేల మంది సర్వేయర్ లను తీసుకుని ప్రతీ మండలానికి ఐదుగురు సునియమిస్తామని అన్నారు. కాంట్రాక్టు సర్వేయర్ లతో పాటు 1000 మంది ప్రభుత్వం సర్వేయర్ లను తీసుకుంటామని అన్నారు. 23 వేల మంది రెవిన్యూ సిబ్బంది ని రోడ్డు న పడేశారని అన్నారు. భూ భారతి చట్టం లో అనేక కొత్త కార్యక్రమాలు తీసకొచ్చినట్లు తెలిపారు. వేరే రాష్ట్రంలో చట్టం అమలు చేయాలన్న మన భూ భారతి చట్టం చూసి అమలు చేస్తారని అన్నారు. జూన్ 2 నుంచి యువత కు రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తామని అన్నారు. అంతకు ముందు నాచేపల్లి లో రహదారి నిర్మాణం కు శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ ముజిమ్మిలాఖాన్, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు. శాఖమూరి రమేష్, వజ్జా రమ్య, వెంకన్న, గరిడేపల్లి రామారావు, బచ్చలకూరి నాగరాజు, భద్రయ్య, . బోయిన వేణు, చెరువు స్వర్ణ, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు

# ఎండ తీవ్రతకు గురి కావొద్దు

పాలేరు డివిజన్ ఉద్యానవన శాఖ అధికారి పి. అపర్ణ

**కూసుమంచే, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి) :** జిల్లాలో రోజురోజుకు ఎండ తీవ్రత పెరుగుతుందని రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పాలేరు ఉద్యానవన శాఖ అధికారి పి.అపర్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆమె ఒక ప్రకటనలు మాట్లాడుతూ రోజురోజుకు జిల్లాలో ఉష్ణోగ్రత 41 డిగ్రీల నుండి 44 డిగ్రీల మధ్య నమోదవుతుందని ఎండ తీవ్రతో పాటు అల్ట్రా పైలెట్ కిరణాలు వడగాలులు వల్ల కూడా శరీరంపై చెడు ప్రభావం చూపే అవకాశం ఉంటుందని, ఈ పరిస్థితి రాబోయే 15 రోజులు కూడా ఉష్ణోగ్రత కూడా పెరిగా అవకాశం ఉందని రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని అపర్ణ కోరారు. పాలేరు నియోజకవర్గం లో యాసంగి వారి సుమారు 64 వేలు ఎకరాలు సాగు చేశారని , సాగు చేసిన రైతు సోదరులు చాలా ప్రాంతాల్లో ప్రస్తుతం వరి కోతలు ముగించుకొని వడ్లను ఆరబోసుకున్న సమయంలో ఎక్కువ ఎండ తీవ్రత వల్ల వడదెబ్బకు గురి అయ్యే అవకాశం ఉంటుందని, ఈ నేపథ్యంలో పగటిపూట ఎండ తీవ్రత గుడి కాకుండా రైతులు సరైన జాగ్రత్తలు వహించాలని సూచించారు. వ్యవసాయ పనులు వీలైనంతవరకు ఉదయం వేళలో లేదా ఎండ తగ్గిన తర్వాత సాయంత్రం వేళలో చేసుకోవాలని పగటిపూట వ్యవసాయ పనులు తగ్గించుకోవాలని, మధ్యాహ్నం వేళలో ఎండలో వెళ్లాల్సిన పరిస్థితిలో తలకు ఎండ తగలకుండా టోపీ గాని, గొడుగు గాని వేసుకోవాలని కోరారు. ఎండ తీవ్రత వల్ల శరీరంలో ఉండే నీరు చెమట రూపంలో వెళ్లి తద్వారా నీరసపడిపోయే అవకాశం ఉంటుందని శరీరంలో నీరు తగ్గకుండా మంచినీరును మజ్జిగను కొబ్బరినీలను ఎక్కువగా తాగాలని, కోసిన వడ్లను కూడా ఎక్కువ ఎండలో ఎంత తేమశాతం అవసరం పడుతుందో అంతవరకే ఎండబెట్టాలి ఎక్కువగా ఎండబెట్టడం వల్ల కూడా గింజ పగిలే అవకాశం ఉంటుందని అన్నారు. అలాగే మిరప మామిడి సాగు చేసే రైతులు మార్కెట్ కి తరలించే సమయంలో ఉదయం వేళలో గాని సాయంత్రం వేళలో వెళ్లే విధంగా చూసుకోవాలని పశుసంపద ఉన్న రైతులు సోదరులు పశువులను మేకలను గొర్లను మేపటానికి వెళ్లే సమయంలో ఎండ తీవ్రతకు లో నవ్వకుండా జాగ్రత్త తీసుకోవాలని, పశు సంపదను కూడా మిట్ట మధ్యాహ్నం ఎండ పడకుండా నీడ నీడ పట్టును చెట్టు కింద గాని ఎండ పడని ప్రదేశాలు ఉండేలా చూడాలని పాలేరు డివిజన్ ఉద్యానవన శాఖ అధికారి పి అపర్ణ సూచించారు.



# మంచుకొండకు సాగరు జలాలు.. అన్నదాతలో హర్షం

## మంత్రి తుమ్మల కృషితో సాధ్యమైంది

**రఘునాథపాలెం, (ప్రజా జ్యోతి) :** రఘునాథపాలెం మండలంలోని సాగర్ భూములకు సాగర్ జలాలు అందించేందుకు ప్రధాన కాలువపై నిర్మించిన మంచుకొండ ఎత్తిపోతల పథకం రైతు కుటుంబాల క్షేమమే ధ్యేయంగా... రైతు రాజుగా ఉన్నప్పుడే రాష్ట్ర ప్రజలు క్షేమంగా సుభిక్షంగా ఉంటారని రైతుకు కావలసిన నీటిని ఇచ్చిన మాట ప్రకారం రైతు కుటుంబాలలో ఆనందం చూడాలని ఆకాంక్షతో.... రైతు బాంధవుడు, ప్రజాభిమాని, గౌరవనీయులు ఖమ్మం వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గ ఆదేశానుసారంగా... రఘునాథపాలెం మండలంలోని బావోజి తండ గ్రామంలో లిఫ్ట్ ఇరిగేషన్ పైప్లైన్ ద్వారా నీటిని చెరువులోనికి విడుదల చేసిన రఘునాథపాలెం మండల కాంగ్రెస్ కమిటీ. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మార్కెట్ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్ , ఆత్మ కమిటీ చైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, ఎంపీపీ భూక్య గౌరీ,లాలు, చైర్మన్ లక్ష్మణ్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ బీమా నాయక్, తగరం రవీందర్, రఘునాథపాలెం మండలం కాంగ్రెస్ కమిటీ కన్వీనర్



దీపక్ నాయక్ , రఘురాం , ప్రసాద్ , మాలోత్ రాము, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు ఉప సర్పంచులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామస్తులు కార్యకర్తలు తదితరులు పాల్గొని గ్రామంలో చెరువు జల కళ సంతరించుకున్న వేళ..... తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమం త్రివర్యులు రేవంత్ రెడ్డి చిత్రపటానికి మరియు స్థానిక మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గ చిత్రపటానికి పాలాభిషేకం చేయటం జరిగింది.

# ఐకెపి సెంటర్ మాకొద్దు

### రైతులది బిచ్చగాళ్ళ బ్రతుకులాయే

### అధికారులు పట్టించుకోరాయే.. మిల్లర్లు రారాయే..!



**కల్లూరు, ఏప్రిల్ 29(ప్రజా జ్యోతి):** అన్నీ ఉన్న అల్లుడు నోట్లో శని అన్నట్లుగా పక్కనే మిల్లర్లు, గ్రామంలో ఐకెపి సెంటర్, సొసైటీ ఉన్నప్పటికీ రైతుల ధాన్యం కొనేవాళ్లు లేక నెల దాటిన యార్డులోనే ములుగుతూ ఎప్పుడు కొంటారోనని ఎదురుచూపులు చూస్తూ దీనస్థితిలో రైతులు ఆవేదన చెందుతున్న పరిస్థితి మండల పరిధిలోని కొర్లగూడెం రైతులది. అష్ట కష్టాలు పడి పంట పండించి అమ్ముకోవాల్సి వచ్చేసరికి రైతులకు చుక్కలు చూపిస్తున్నారని ఆవేదన చెందుతున్నారు. గ్రామంలో ఐకెపి సెంటర్ నందు ధాన్యం ఆరబోసి నెల దాటిన కొనుగోలు చేయడం లేదని అన్నారు. కొంతమందివి కాంటా వేసినప్పటికీ ఇంకా కల్లాలోనే ఉన్నాయని తెలిపారు.మా పరిస్థితి ఏంటని నిలదీస్తే లారీ మీరే తెచ్చుకోండి మిల్లర్లతో మీరే మాట్లాడుకోండని అప్పుడు కొంటామని సమాధానం ఇస్తున్నట్లు తెలిపారు. గ్రామంలోని ధాన్యం కొంటామని ఒప్పుకొని పక్క జిల్లాలోని ధాన్యాన్ని కొంటున్నారు కానీ కొర్లగూడెం రైతుల ధాన్యం కొనట్లేదని బాధ వ్యక్తపరుస్తున్నారు. అధికారులు సైతం కొనుగోల కేంద్రాల వైపు కన్నెత్తి చూడడం లేదని తెలిపారు. అధికారుల కోసం, మిల్లర్లు చుట్టూ తిరుగుతూ, ఐకెపి నిర్వాహకులను బ్రతిమలాడుతూ చివరికి రైతులది బిచ్చగాళ్ళ బ్రతుకులైనాయాయని అంటున్నారు. ప్రస్తుతం వాతావరణం ఎప్పుడు ఎట్లా మారుతుందో అర్థం కాక బిక్కు బిక్కుమంటూ కల్లాల చుట్టూ ప్రదక్షణ చేయాల్సిన పరిస్థితి వచ్చిందని అంటున్నారు.పంట వేసిన దగ్గర నుంచి చేతికి వచ్చి విక్రయించే వరకు అన్నదాతలకు కష్టాలు తప్పడం లేదని.దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో జాప్యం జరిగిందంటే కాంటాలు వేయడం,వాటిని మిల్లుకు తరలించడం మరో ప్రయాసగా మారింది. మిల్లర్లు దాన్యాన్ని తీసుకోవడానికి నిరాకరిస్తుండటంతో అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. వాతావరణం మారి వర్షాలు వస్తుండటంతో ధాన్యాన్ని రక్షించుకో వడ%శీ% తలకు మించిన భారంగా మారింది.ఏమీ చేయాలో పాలుపోక స్థానికంగా అమ్ము కుందామంటే సరైన గిట్టుబాటు ధరలేక ఆయోమయంలో ఉన్నామని తెలిపారు.కాంటా వేసి కల్లంలో ఉన్న ధాన్యం సమయానికి లారీలు దొరకడం లేదని చెప్పి మిల్లర్లు దిగుమతి చేసుకోవడానికి నిరాకరిస్తుండటంతో మరో వైపు ఆకాల వర్షాలు వస్తుంచటంతో ధాన్యాన్ని కాపాడుకోవడానికి తంటాలు పడుతున్నామని అన్నారు.కొర్లగుడెంలో యాభై వేల పైబడి దాన్యం వున్నదని ఆకాల వర్షాలతో ధాన్యాన్ని తడవకుండా కాపాడటం కోసం పరదాలు,కూలీలు,ఇతర ఖర్చులు పెరిగి అన్న దాతలపై అదనపు భారం పడుతుందనీ ఆవేదన చెందుతున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం దృష్టి సారించి ధాన్యం కొనుగోలు చేసి వెంటనే రైతులను ఆదుకోవాలని ప్రాధేయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డి లక్ష్మారెడ్డి, బైరెడ్డి వెంకటరెడ్డి,చాట్ల రాము, పానుగంటి సత్యం,వరలక్ష్మి,మల్ల చంటి,రైతులు పాల్గొన్నారు.

# రైతు బాంధవుడు తుమ్మల

### రైతును రాజు చేయడమే తుమ్మల లక్ష్యం

### కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మానుకొండ రాధా కిషోర్

**రఘునాథపాలెం, (ప్రజా జ్యోతి) :** రైతులను రాజుగా చూడటమే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మానకొండ రాధా కిషోర్, కన్వీనర్ వాంకడోత్ దీపక్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రఘునాథపాలెం మండల వ్యాప్తంగా ఉన్న చెరువులను సాగర్ జలాలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కృషి చేశారని వారు అభినందించారు. ఎండాకాలంలో చెరువులో చుక్క నీరు లేకుండా ఉండేవి అని గుర్తు చేశారు. గతంలో అధికారంలో ఉన్న పార్టీ నేతలకు ఎవరికి రాని లిఫ్ట్ ఇరిగేషన్ ఆలోచన మంత్రివర్యులకి రావటం విశేషం అన్నారు. ఆయన ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం రఘునాథపాలెం మండలానికి సాగర్ జలాలు అందించడమే లక్ష్యంగా కృషి చేస్తామని ఆనాడు చెప్పిన మాట ప్రకారం చేసి



చూపించారన్నారు. గతంలో అధికారంలో ఉన్న రాజకీయ నాయకులకు రాని ఆలోచన మంత్రివర్యులు వచ్చిందని పైపులైన్ ద్వారా నీరు అందించరన్నారు. అనంతరం పైపులైన్ ద్వారా బావోజి తండా చెరువులో లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటిని విడుదల చేశారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, తుమ్మల నాగేశ్వరావు, చిత్రపటానికి నాయకులు పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, మరియు రఘురాం, ప్రసాద్, మాలోత్ రాము, మార్కెట్ డైరెక్టర్ భీమా నాయక్, ఎంపీపీ భూక్య గౌరీ లాలు, మాజీ డైరెక్టర్ లక్ష్మణ్ గౌడ్, రవీందర్, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామస్తులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో పంచాయతీ కార్మికుడు మృతి



**కల్లూరు, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి) :** మేజర్ గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్యకార్మికుడిగా పని చేస్తున్న గుంద్ర వీరస్వామి(54) మంగళవారం ఉదయం తిరువూరు నుంచి తన ద్విచక్ర వాహనంపై కల్లూరు వైపు వస్తుండగా ముగ్గు వెంకటాపురం వద్ద కోతులు అడ్డు రావడంతో ప్రమాదవ శాత్తు పడిపోవడంతో బలమైన గాయా లు తగలడం వల్ల ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించినట్లు పోలీసులు తెలిపారు.అతనికి భార్య,పిల్లలు ఉన్నారు.భార్య జమలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హరిత తెలిపారు.పలువురు ప్రముఖులు ఆయన భౌతిక దేహమును సందర్శించి సంతాపాన్ని ప్రగాఢ సానుభూతిని తెలిపి నివాళులర్పించారు.

## నిరంతరం విద్యుత్ సరఫరా లక్ష్యంతో ముందుకు



**నేలకొండపల్లి, ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి :** నిరంతరం విద్యుత్ సరఫరా అందించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు కూసుమంచి ఏడీ కోక్యానాయక్ పేర్కొన్నారు.మండల కేంద్రంలో లోవోల్టేజ్ సమస్యను నివారించేందుకు నూతన ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా విద్యుత్ సేవలు మరింత మెరుగ్గా పని చేసేందుకు కొత్త ట్రాన్స్ ఫార్మర్ లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.విద్యుత్ అంతరాయం లేకుండా వినియోగదారుల కోసం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈదురు గాలుల సమయంలో ప్రజలు అప్రమతంగా ఉండాలని అన్నారు.విద్యుత్ ను పొదుపుగా వాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, -నేలకొండపల్లి ఏఈ కె.రామారావు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కమిటీ లిచ్చిన జాబితాపై క్షేత్ర స్థాయిలో విచారణ

**నేలకొండపల్లి, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి) :** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం మండల గెజిటెడ్ అధికారులు విచారణ ను క్షేత్ర స్థాయిలో మంగళవారం ప్రారంభించారు.మండలం లోని నాచేపల్లి,సుర్దేపల్లి తదితర గ్రామాలలో ఇరిగేషన్ డీఈఈ మన్మధరావు,ఆర్అండ్ ఏఈ పృధ్వీ,మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ,ఇరిగేషన్ ఏఈ నరేష్,రుత్విత్రెడ్డి లు క్షేత్ర స్థాయిలో చెక్ లిస్ట్ ను చేపట్టారు.ఇందిరమ్మ కమిటీలు ఇచ్చిన జాబితా ఆధారంగా ప్రతీ ఇంటికి వెళ్లి క్షేత్ర స్థాయిలో పరిసరాలను పరిశీలిస్తున్నారు.ప్రస్తుతం ఇళ్లు ఏ పరిస్థితిలో ఉంది...గోడలు ఏ విధంగా నిర్మించారు. అంతే కాకుండా పరిసర ప్రాంతాలలో లబ్ధిదారుల గురించి ఆరా తీస్తున్నారు. లబ్ధిదారులు చెప్పిన వివరాలు వాస్తవమా కాదా అనే విషయంలో క్షేత్ర స్థాయిలో అన్ని కోణాలలో పరిశీలన చేస్తున్నారు. ఆయా గ్రామాలలో జరిగే సర్వే ను ఎంపీడీఓ యం.యర్రయ్య పర్యవేక్షిస్తున్నారు.



## పలు శుభకార్యాలకు హాజరైన మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** మంగళవారం పలు శుభకార్యాలకు సంబంధిత మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తలతో కలిసి హాజరైన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు బోనకల్ మండలం ఆళ్లపాడు గ్రామ బి ఆర్ ఎస్ నాయకులు తెల్లబోయిన నాగేశ్వరావు మనుమడి అన్న ప్రాసన వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం బోనకల్ మాజీ ఎంపీపీ చిట్టిమోతు నాగేశ్వరరావు కుమార్తె ప్రదానం కార్యక్రమం హాజరై కాబోయే వధువుని ఆశీర్వదించారు. అనంతరం సిపిఐ నేత తూము ప్రకాశరావు సతీమణి సుశీలమ్మ మరణించగా కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం మధిర ఎస్సీ కాలనీకి చెందిన గద్దల కుమార్తె వివాహమునకు హాజరై నూతన వధువువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.



## విద్యుత్ అంతరాయంకు సహకరించగలరు

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** నేడు విద్యుత్ వినియోగదారులకు తెలియ చేయునది మమతా విద్యుత్ ఉపకేంద్రం నకు ప్రత్యామ్నాయ లైన్ పనులు చేయుట వలన మమత ఉపకేంద్రం పరిది లో ని పాకబండ ఫీడర్, మైసమ్మ టెంపుల్ ఫీడర్, మధుర నగర్, మమతలో గల మమత హాస్పిటల్ రోడ్, గొల్లగూడెం రోడ్, రాఘవయ్య నగర్, మధుర నగర్, పువ్వాడ నగర్ వరకు ఉదయం 7గ నుండి 10గంటల వరకూ ఖానా పురం ఉపకేంద్రంలో డైరీ ఫీడర్, శ్రీనగర్ కాలనీ ఫీడర్, గోపాలపురం ఫీడర్‌లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగును కావున వినియోగదారులు సహకరించ గలరని కోరుచున్నాము. దీని వలన వైరా రోడ్, ఇందిరానగర్,శ్రీనగర్ కాలనీ, గోపాలపురం, గొల్లగూడెం, రోటరీ నగర్, అల్లిపురం, కొత్తగూడెం, రుద్రమకోట వరకు గల ప్రాంతాములకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని తెలియజేశారు.

## ఊరి సంతోషం కోసం తల్లి మరణాన్ని దాచాడు..!

**నెలకొండపల్లి, ఏప్రిల్ 29 ప్రజా జ్యోతి :** నేలకొండపల్లి మండల కేంద్రంలోని ముఠాపురంలో ఊరిలో జాతర సజావుగా జరిగేందుకు కన్న తల్లి మరణాన్ని సైతం దాచిపెట్టిన ఘటన నేలకొండపల్లి మండలంలో జరిగింది. స్థానికులు కథనం ప్రకారం.. ముఠాపురం గ్రామంలో ఏడాదికి ఒకసారి నిర్వహించే అడవి వీరన్న జాతర మూడు రోజులు పాటు ఘనంగా నిర్వహిస్తారు. ఈ జాతరలో భాగంగా ఆదివారం చివరి రోజు గ్రామానికి చెందిన ధనమ్మ అనే మహిళ మృతి చెందగా.. కుమారుడు రామ్మోహన్ రావు దాచిపెట్టాడు. జాతరను అనంతరం గ్రామస్థులకు తెలిపారు.



# ఖమ్మం జిల్లా నాయి బ్రాహ్మణ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** మంగళవారం ఉదయం 10 గంటలకు ఖమ్మం పట్టణంలోని నాయి బ్రాహ్మణ కాలనీ బురహాన్ పురం నాయి బ్రాహ్మణ లక్ష్మి కళ్యాణమండపం నందు తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్రస్థాయి నాయకులచే ఖమ్మం జిల్లా నాయి బ్రాహ్మణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఖమ్మం జిల్లా నాయి బ్రాహ్మణ ఐక్యవేదిక అధ్యక్షులుగా తూముల నాగభూషణం, ప్రధాన కార్యదర్శిగా ఆలేటి సత్యనారాయణ, అధ్యక్షులుగా ఆలేటి వెంకటప్పయ్య, సలహాదారులుగా లింగంపల్లి అప్పారావు వర్కింగ్ ప్రెసిడెంట్ గా గుంటి సురేష్, గుండె మెడ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా గొల్లపూడి వీరన్న, జాయింట్ సెక్రెటరీగా నాగవెల్లి రామచందర్ ఎన్నుకోవడం జరిగింది. పై కమిటీని రాష్ట్ర నాయకులు ఆధ్వర్యంలో మండల అధ్యక్ష కార్యదర్శులు చేత ఏకగ్రీవంగా ఎన్నుకో బడింది. పై జిల్లా నాయి బ్రాహ్మణ ఐక్యవేదిక మెయిన్ బాడీని రాష్ట్ర కార్యదర్శి గంగుల శ్రీనివాస్ నాయుడు చే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర నాయకులు రాష్ట్ర నాయి బ్రాహ్మణ ఐక్యవేదిక కార్యదర్శి గొంగుల శ్రీనివాస్ నాయి, రాష్ట్ర సీనియర్ నాయకులు కందుల సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఎన్నిక జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు నాయి బ్రాహ్మణ ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి మానాల కిషన్ నాయి తండ్రి కి సీరియస్ గా ఉన్నందున చరవాణి ద్వారా సందేశాన్ని ఈ సమావేశానికి వచ్చినటువంటి వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులకు వినిపించడం జరిగింది. రాష్ట్ర ఐక్యవేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్ కూడా చరవాణి ద్వారా సందేశాన్ని సమావేశంలో వివరించడం జరిగింది. పై కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్టిఏ డైరెక్టర్ గజ్జెల్లి వెంకన్న . ఖమ్మం జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు మాదారపు హరినాథ్ , సీనియర్ సభ్యులు దేవరకొండ శ్రీనివాస్ నాయి, కుదురుపాక శ్రీహరి తదితరులు హాజరైనారు. ఖమ్మం జిల్లాలోని వివిధ మండల అధ్యక్ష కార్యదర్శులు, వివిధ మండల బాధ్యులు నాయి బ్రాహ్మణ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



# ముజాహిద్ పురం, సుద్ధ వాగు తండా కు బస్సు సౌకర్యం కల్పించండి

## పల్లె వెలుగు బస్సు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ముజాహిద్ పురం వాసులు

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 29, ప్రజా జ్యోతి :** ముజాహిద్ పురం గ్రామపంచాయతీ, సుద్ధ వాగు తండా గ్రామ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న, బస్సు ఎక్కాలనే కల కలగానే మిగిలిపోయిందని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామంలోని రెండు గ్రామాల మధ్య బస్సు సౌకర్యం లేక, గ్రామస్తులు ఎంతో ఇబ్బందులు పాలవుతున్న, పట్టించుకోని అధికారులు, రాజకీయ నాయకులు. ఒకప్పుడు రహదారి తీవ్ర స్థాయిలో గుంతల మయంగా మారి, చినుకు పడితే రాకపోకలకు అంతరాయాలు ఏర్పడే గ్రామాన్ని, మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, చక్కని తారు రోడ్డు వేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ధన్యవాదాలు, రెండు గ్రామాలను ఎంతో పకిడిబందిగా తీర్చిదిద్దారు. కాలినడక కొనసాగించడానికి కూడా తీవ్రమైన ఇక్కట్లు ఎదుర్కొంటున్నామని, పలుమార్లు అధికారులకు వినతి పత్రాలు విన్నవించిన ప్రజా ప్రతినిధులు స్పందించకపోవడంతో సుద్ధ వాగు తండా ముజాహిద్ పురం దళితులు సహా స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. చీకటి పడితే నిత్య అవసరాల కోసం కాకరవాయి వచ్చి ఇంటికి వెళ్లాలంటే పిల్లలు, వృద్ధులు బయటకు రావాలంటే భయాందోళనకు గురవుతున్న పరిస్థితి ఏర్పడిందని తమ గోడును వెలిబుచ్చారు. ఈ రహదారి ద్వారా మాత్రమే నేటికి మండలంలోని ప్రధాన కేంద్రాలకు చేరుకునే అవకాశం ఉంటుంది. పైగా పూర్వం బస్సు వచ్చేది, ఇప్పుడు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు. ప్రభుత్వం మారింది, శాసనసభ సభ్యులు మారారు, కానీ గ్రామానికి న్యాయం మాత్రం జరలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంజూరు అయ్యేలా చూడాలని వేడుకొంటూ ఆశాభావం వ్యక్తం చేశారు.



# వాడవాడలా కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

## సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పిలుపు

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 29, ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలో గజ్జల వెంకటయ్య భవనంలో సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కొత్తపెల్లి వెంకన్న అధ్యక్షత వహించారు. అనంతరం కొమ్ము శ్రీను మాట్లాడుతూ మే ఒకటో తేదీన ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరుమలాయపాలెం మండల వ్యాప్తంగా వాడవాడల మేడే కార్యక్రమం నిర్వహించాలని ఎర్రజెండా ఔన్నత్యాన్ని వివరించాలని ఆయన పిలుపునిచ్చారు. పెట్టుబడుదారి సమాజంలో కార్మికుల పని ఒత్తిడి తట్టుకోలేక, వేతనాలు సరిపోక తాము చేస్తున్న ఉద్యోగానికి ఉపాధి భద్రత లేక, త్రిశంక స్వర్గంలో కొట్టుమిట్టాడుతున్నారని, వారిని ఆదుకోని కార్మిక హక్కులను చట్టాలను కాపాడాల్సిన ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోకపోగా ఉన్న చట్టాలకు తూట్లు పొడుస్తున్నారని, కార్మిక వ్యతిరేక విధానాలను నిసిగ్గుగా అమలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. మరోవైపు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసర వస్తువుల ధరలు పెంచి కార్మికులపై ముప్పేట దాడి చేస్తున్నారని భవిష్యత్తులో కార్మికుల ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. కారల్ మార్క్స్ చెప్పిన విధంగా ప్రపంచ కార్మికులారా ఐక్యం కాండని, పోరాడితే పోయేదేమీ లేదు, బానిస సంకెళ్లు తప్ప అనే నినాదంతో మేడే స్ఫూర్తితో కార్మికులంతా మేడే ఒకటో తేదీన కార్మిక జెండాలను ఎగరేయాల కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం మండల కార్యవర్గ సభ్యుడు కొత్తపల్లి వెంకన్న, కొమ్ము నాగేశ్వరరావు, నిరసన వెంకటేష్, పవన్, పి దుర్గయ్య, దాసు, ముత్తయ్య, రాము, కుటుంబరావు, చేకూరి భద్రయ్య, కొత్తపల్లి మహేష్, వీరబోయిన నరేష్ తదితరులు పాల్గొన్నారు.

